క్లుప్తంగా

భట్టిని కలిసిన జావీద్



భట్టితో మాట్లాడుతున్న జావీద్

ఖమ్మం సహకారనగర్: సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ పాద యాత్ర నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవ ర్గంలో చేస్తుండగా 1,000 కిలోమీటర్లు పూర్త యిన సందర్భంగా ఆదివారం ఆయన్ను కాంగ్రె స్ నగర అధ్యక్షులు మహ్మద్ జావీద్ కలిసారు. ముగింపు సభ ఖమ్మంలో నిర్వహించనున్న నేపథ్యంలో పలు అంశాలపై చర్చించామ న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరు ణాకరెడ్డి, కొంటెముక్కల నాగేశ్వరరావు, ఏలూరి రవి, వసీం తదితరులు పాల్గొన్నారు.

దీక్షను జయప్రదం చేయండి

నేలకొండపల్లి: సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగే దీక్షను జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్య దర్శి సీ.వై.పుల్లయ్య కోరారు. మండలంలోని ఆచార్లగూడెంలో ఆదివారం ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. కోటి ఆశలతో విద్యార్థులు, యువకు లు, ఉద్యోగులు సకల జనులు తెలంగాణ కోసం ఉద్యమించారన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యద ర్శి చిర్రా భిక్షం, కె.సీతారాములు, కె.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల సెలవులు పొడిగించాలి

ఖమ్మం సహకారనగర్: ఎండల తీవ్రత దృష్ట్యా పాఠశాలల ప్రారంభాన్ని వారం రోజుల పాటు వాయిదా వేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోత్కూరి మధు, ఆర్.రంగారావు, ఎస్టీయూటీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేముల మాధవరావు, దొడ్డ వరప్రసాదరావు వేర్వేరు ప్రకటనలలో ఆదివారం ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవు తున్నందున విద్యార్థులు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని, పాఠశాలల్లో తాగునీరుకు కూడా ఇబ్బందులు పడే పరిస్థితులున్నాయ న్నారు. ఈ నెల 19వ తేదీ వరకు పాఠశాలలు ప్రారంభాన్ని వాయిదా వేయాలన్నారు.

లకారంపై వాటర్‌ప్లాంట్‌కు శంకుస్థాపన

ఖమ్మంమయూరిసెంటర్: లకారం ట్యాంక్‌బం డ్ సందర్శనకు వచ్చే పర్యాటకులకు, వాకర్స్‌కు తాగునీటి కోసం ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. తాళ్లూరి భారతీదేవి జ్ఞాపకార్థం తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్, డిస్ట్రిక్ట్ ఎన్‌ఆర్‌ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక కార్పొరే టర్ కర్నాటి కృష్ణ, తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌లు తెలిపారు. రూ.4 లక్షల ఖర్చుతో 5 వేల మందికి మంచినీటి అవస రాలను తీర్చే విధంగా ప్లాంట్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీమిత్ర ఫౌండే షన్ అధ్యక్షుడు కురువెళ్ల ప్రవీణ్‌కుమార్, డిస్ట్రిక్ ఎన్‌ఆర్‌ఐ ఫౌండేషన్ బాధ్యులు బి.రామకృష్ణ, పసుమర్తి రంగారావు, దొడ్డా రవి, పువ్వాడ ట్రస్ట్ బాధ్యులు కిరణ్ పాల్గొన్నారు.

ప్రైవేట్ చిట్‌ఫండ్ ఎదుట ఆందోళన

ఖమ్మంక్రైం: ఖమ్మం బైపాస్ రోడ్డులోని ఓ ప్రైవేట్ చిట్‌ఫండ్ ఎదుట పలువురు ఆదివారం రాత్రి ఆందోళనకు దిగారు. చీటీ పాడి నెలలు గడుస్తున్నా డబ్బులు ఇవ్వకపోగా, విలువ లేని ప్లాట్లు అంటగట్టాలని చూస్తున్నారని ఆరోపిం చారు. ఇదేంటని ప్రశ్నిస్తే సమీప జిల్లా మంత్రి పేరు చెప్పి తమను బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న టూ టౌన్ పోలీసులు చేరుకుని వారికి సర్దిచెప్పారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ఖమ్మంరూరల్: మండలంలోని రెడ్డిపల్లి వద్ద ఖమ్మం – మహబూబాబాద్ ప్రధాన రహ దారిపై ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదంలో గుర్తుతెలియని యువకుడు గాయపడ్డాడు. మహబూబాబాద్ వైపు నుండి ఖమ్మం వైపు అతివేగంగా వస్తున్న ద్వి చక్రవాహనదారుడు సడెన్‌గా బ్రేక్ వేయడంతో ఎగిరిపడ్డాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయనను స్థానికులు ఖమ్మం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

నగరంలో సినిమాలు

వినోద	టక్కర్
సాయిరాం	ట్రాన్స్‌ఫార్మర్స్
ఆదిత్య	బిచ్చగాడు 2
శ్రీనివాస	అన్‌స్టాపబుల్
సుందర్	విమానం

– ఖమ్మం వ్యవసాయం

‘సర్కిల్’తో హడల్..!

డేంజర్‌జోన్‌గా కలెక్టరేట్ సర్కిల్

- డివైడర్ ఎత్తుతో మరింత సమస్య
- తరచూ ప్రమాదాలు జరుగుతున్న వైనం
- గాయాలపాలవుతున్న ఉద్యోగులు, సామాన్యులు
- వేగ నియంత్రణకు రక్షణ చర్యలు కరువు



ప్రమాదకరంగా మారిన కలెక్టరేట్ జంక్షన్



ప్రమాదానికి గురైన కారు (ఫైల్)

ఖమ్మంఅర్బన్: అసలే రాష్ట్రీయ రహదారి.. నిత్యం వేలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రాం తం.. ఆపై ప్రజా అవసరాల కోసం వచ్చిపోయే జిల్లా వాసులు.. రఘునాథపాలెం మండలం వీవీపాలెంలోని ఖమ్మం–వైరా ప్రధాన రోడ్డు అయిన కలెక్టరేట్ సర్కిల్ డేంజర్ జోన్‌గా మారిం ది. ఇటీవలే సమీకృత కలెక్టరేట్ సముదాయంతో పాటు నాలుగు వరుసల రహదారిగా ఏర్పడింది. అయితే ప్రధాన రహదారిపై రాకపోకలు సాగించే వాహనాలతో పాటు కలెక్టరేట్‌లోకి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారు, కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు తమ వాహనాలతో కలెక్టరేట్‌లోకి చేరు కునే క్రమంలో సర్కిల్ వద్ద భయపడాల్సిన పరిస్థితి నెలకొంది.

మళ్లించే క్రమంలో ప్రమాదాలు..

ప్రధాన రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలు వేగంగా దూసుకుపోతుంటాయి. ఆ సమయాన కలెక్టరేట్‌లోకి వెళ్లే వారు తమ వాహ నాలు మళ్లించే క్రమంలో ప్రమాదాలు బారిన పడు తున్నారు. అంతేకాక వివిధ పనులు, గ్రీవెన్స్ కోసం వచ్చే వారు సైతం బస్సులు, ఆటోల కోసం ఎక్కి దిగే క్రమంలో అప్రమత్తంగా లేకపోతే రెప్పపాటు లో మరో వాహనాలు ఢీకొట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రధానంగా కలెక్టర్‌రేట్ వద్ద బస్‌షెల్టర్ లేకపోవడంతో అప్పటి వరకు నీడచాటున ఉన్న వారు బస్సులు, ఆటోలు వచ్చినప్పుడు ఎక్కే ప్రయ త్నంలో అజాగ్రత్తగా ఉండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

డివైడర్‌తో సమస్య..

ప్రధాన రహదారికి మధ్యలో ఏర్పాటు చేసిన సెం టర్ డివైడర్ పెద్ద సమస్యగా మారింది. డివైడర్ ఎత్తుగా ఉండడంతో కార్లు, ఆటోలు, ద్విచక్రవాహ నాలు ఎదురుగా వచ్చే వారికి కలెక్టరేట్ గేటు ఎదు రుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చే వరకూ కన్పిం చడం లేదు. దీంతో వాహనాలు ప్రమాదాలకు గుర వుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. భవిష్యత్లో డివైడర్ మధ్యలో నాటిన చెట్లు పెరిగితే సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలెక్టరేట్ సర్కిల్‌లో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకోకుండా వాహనాల వేగ నియంత్రణకు ట్రాఫిక్ బోర్డులు ఏర్పాటు చేయడం, డివైడర్ ఎత్తును తగ్గించడం వంటి రక్షణ చర్యలు తీసుకుంటే కొంతమేర అయినా ప్రమాదాలు తగ్గిం చవచ్చు.

ధర్నాల సమయాన మరింత తీవ్రం..

కలెక్టరేట్ గేటు ఎదురుగా పోలీస్ అవుట్ పోస్టు ఉన్నా.. వారు చూస్తుండగానే ప్రమాదాలు జరుగు తున్నాయి. వివిధ సమస్యల పరిష్కారం కోసం కలె క్టరేట్ ముట్టడి, ధర్నాలు చేసే సమయాన ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. కలెక్టరేట్ లోకి నిత్యం ఉద్యోగులు 1,000 నుంచి 1,500 వరకు తమ వాహనాలతో రాకపోకలతో పాటు, ఇతర పనులపై వచ్చే జిల్లా వ్యాప్తంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలకు చెందిన వాహనాలు వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుండడంతో ముున్ముందు ఇంకా ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

అతివేగంతో ప్రమాదాలు



రాష్ట్రీయ రహదారి కావడంతో పలు రకాల వాహనాలు వేగం గా రాకపోకలు సాగిస్తుం టాయి. కలెక్టరేట్ జంక్షన్ వద్ద ఎటువంటి ట్రాఫిక్ రక్షణ చర్య లు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతు న్నాయి. వాహనాల వేగ నియంత్రణకు ఉన్నతాధి కారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటాం.

– ఎం.రవి, ఎస్సై, రఘునాథపాలెం

భయంగా ఉంటోంది



కలెక్టరేట్ జంక్షన్ వచ్చిన తర్వాత కార్యాలయం వైపుకు తిరిగే క్రమంలో ఎటు నుంచి ఏ వాహనం దూసుకొస్తుందోనని భయంగా ఉంటుంది. నిత్యం జరుగుతున్న ప్రమాదాలు కళ్ల ముందే కనబడుతు న్నాయి. వేగ నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలి.

– ఎస్.జ్యోతి, కలెక్టరేట్ ఉద్యోగి

బారికేడ్లు ఏర్పాటు చేయాలి



కలెక్టరేట్ ఎదుట ప్రమాదాల నివారణకు రోడ్డుకిరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేయాలి. నిత్యం కలెక్టరేట్‌లోకి వచ్చే ఉద్యోగులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు సంబంధించి దాదాపు 1,500 వాహనాల వరకూ ఉంటాయి. దీన్ని దృష్టి లో ఉంచుకొని తగుచర్యలు తీసుకోవాలి.

– కలందర్, రెవెన్యూ ఉద్యోగి

కల్లుగీత కార్మికులకు మొండిచేయి

నేలకొండపల్లి: కులవృత్తులకు ప్రభుత్వం ప్రకటిం చిన లక్ష రూపాయాల ఆర్థికసాయం చేసే జాబితాలో కల్లు గీత కార్మికులు(వృత్తిదారులు)లేక పోవటం దారుణమని జై గౌడ సంఘం పాలేరు డివిజన్ కన్వీనర్ కాసాని సతీష్ గౌడ్ అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలే కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కులవృ త్తులకు ఆర్థికసాయంలో వృత్తిదారులకు మొండి చేయి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి గతంలో ప్రకటించిన విధంగానే హామీలు అమలు చేయాలని, ప్రాణాలను అరచే తిలో పెట్టుకుని ప్రమాదకరమైన వృత్తి చేస్తున్నది కల్లుగీత కార్మికులు అని అన్నారు. గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలు, గీతన్న బంధు, బైకులు, సేఫ్టీ మోకు తదితర వాటిని వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉంద న్నారు. కులవృత్తుల ఆర్థికసాయంలో వెంటనే గీత వృత్తుల వారిని జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తా మని హెచ్చరించారు.

‘చాంబర్’ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న వ్యాపార ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని వర్తక సం ఘం భవనం వద్ద చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యం లో ఆదివారం బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు.

వెంకయ్య మృతికి ‘చాంబర్’ నివాళి

ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ దిగుమతి శాఖ సీనియర్ సభ్యులు ఏటుకూరి రాజారావు తండ్రి వెంకయ్య(75) మృతికి ఆదివారం చాంబర్ ప్రతినిధులు నివాళులర్పించారు. నగరంలోని వెం కయ్య ఇంటి వద్ద మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశై లం, ఉపాధ్యక్షులు సోమా నర్సింహారావు, సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణ, కోశాధ్యక్షుడు తల్లాడ రమే ష్, మిర్చి శాఖ కార్యదర్శి ఎడ్లపల్లి సతీష్, కోల్డ్ స్టోరేజీ శాఖ అధ్యక్షులు మలిశెట్టి వెంకటేశ్వర్లు , ఎగుమతి శాఖ అధ్యక్ష, కార్యదర్శులు నల్లమల ఆనంద్, చెరుకూరి సంతోష్, దిగుమతి శాఖ కార్య దర్శి ముత్యం ఉప్పల్ రావు, బత్తిని నర్సింహారావు, మిర్చి శాఖ కార్యదర్శి ఎడ్లపల్లి సతీష్, ప్రతినిధులు శ్రీనివాస్‌రావు, వేణుగోపాల్‌రావు, గోపాల్‌రావు, భాస్కర్ రావు, రమేష్, నరేష్ పాల్గొన్నారు.

పింఛన్ల పెంపు మంద కృష్ణ కృషే

తిరుమలాయపాలెం: దివ్యాంగులకు పింఛన్ల పెంపు వీహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కృషేనని ఎంఎస్పీ మండల నాయకులు చింతిరాల నాగభూషణం అన్నారు. ఆదివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో దివ్యాం గుల ఆధ్వర్యంలో మందకృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాగంటి వీరభద్రం, సైదమ్మ, రమేష్, నాగేశ్వర రావు, జానకిరాములు, భారతి పాల్గొన్నారు.

పరామర్శ..

తిరుమలాయపాలెం: మండలంలోని జింకలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు షేక్ కరీం కి వెన్నెముక ఆపరేషన్ కావడంతో టీపీసీసీ సభ్యు లు రాయల నాగేశ్వరరావు ఆదివారం జింకలగూ డెం గ్రామంలో పరామర్శించారు. నాయకులు ఇబ్రాయిల్, పాప్యానాయక్, మోహన్ పాల్గొన్నారు.

జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

కూసుమంచి: జిల్లాలోని గిరిజనుల అభివృద్ధి, సంక్షే మానికి ఐటీడీఏను ఏర్పాటు చేయాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలం లోని పలు తండాల్లో ఆయన గిరిజనులతో సమావే శాలు నిర్వహించారు. ఈనెల 17న ఖమ్మంలో నిర్వహించే జాటోత్ ఠానూనాయక్ విగ్రహావిష్కర ణ, బహిరంగ సభను గిరిజనులు విజయవంతం చేయాలని కోరారు. నాయకులు బాణోత్ రం గానాయక్, రామ్మూర్తి, బదావత్ సైదులు, గుగు లోత్ నరేష్, మంగమ్మ, హన్మి, విజయ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనాన్ని ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

ఖమ్మంమయూరిసెంటర్: కల్లూరులోని ఏపీఎస్‌డ బ్ల్యూఆర్‌కు చెందిన 1995–96, 1996–97, 1997–98 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులు ఆదివారం సమావేశమయ్యారు. ఖమ్మంలో డాక్టర్ కోట రాం బాబు ఆధ్వర్యాన ఈ సమ్మేళనం ఏర్పాటుచేయగా, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మా నించారు. తాము ఈ స్థాయిలో ఉండడానికి ఆనాటి గురువుల బోధనే కారణమే అని వారి సేవలను కొనియాడారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

కూసుమంచి: మండలంలోని గోరీలపాడు గ్రామంలో వివిధ పరీక్షల్లో ప్రతిభ చూపి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు గ్రామానికి చెందిన ఎంప్లాయిస్ అసోసియేషన్ తరుపున నగదు ప్రోత్సాహకాలు, జ్ఞాపిక లను అందజేశారు. గ్రామానికి చెందిన విద్యా ర్థులు బాణోత్ అమిత, తేజావత్ రాకేష్, బాణోత్ గణేష్, తేజావత్ గోపీ, తేజావత్ రోహిత్ ఇంటర్, పది తరగతుల్లో ఉత్తమ మార్కులు సాధించగా ఆదివారం స్థానిక పాఠ శాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఒక్కొక్క రికి రూ.10వేల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు రాజే ష్, ఉపేందర్, చందా, భాస్కర్, నాగేందర్, రాంకోటి, ప్రసాద్, వెంకటేష్, హరి, గోవిందు, బాసూనాయక్, కిషన్, చందా, లక్ష్మా తదితరు లు పాల్గొన్నారు.

డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించాలి



మాట్లాడుతున్న రమేష్

తిరుమలాయపాలెం: మండలంలోని అసంపూ ర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి పేదలకు పంపిణీ చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని రఘునాథపాలెం, కాకర వాయి, రాజారం గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగన్మో హన్‌రెడ్డి, వీరబోయిన మల్లయ్య, మందుల రవి, కొప్పుల సుగుణమ్మ, పేర్ల మల్సూర్, భిక్షం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో సదస్సు

ఖమ్మం సహకారనగర్: డిగ్రీ కళాశాలలో క్లైమెంట్ చేంజ్‌పై సదస్సును ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. పలు యూనివర్సిటీల అధ్యాపకులు తదితరులు పాల్గొని సూచనలు చేశారన్నారు. ఈ కార్యక్ర మంలో అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కారుపై దాడి ఘటనలో కేసు



గాయపడిన వాసును పరామర్శిస్తున్న నాయకులు

కూసుమంచి: మండలంలోని ముత్యాలగూడెంలో శనివారం రాత్రి కంఠమేశ్వరస్వామి ఆలయ ప్రారం భం సందర్భంగా ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి కాన్వాయ్‌పై రాళ్ల దాడి చేసిన ఘటనలో పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్‌కుమార్ తెలిపారు. సర్పంచ్ బొల్లికొండ శ్రీనివాస్‌తో పాటు కుక్క శ్రీను, బొల్లికొండ రాములు, కుక్క గణేష్, బడేటి సురేష్, కాసిని ఉపేందర్, తాళ్లపల్లి మనోజ్ ఎమ్మెల్యేను దూషిస్తూ కారుపై రాళ్లు రువ్వారని బీఆర్‌ఎస్ నాయకుడు తంగెళ్ల బుచ్చిబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని వెల్లడించారు. కాగా, ఘటనపై సిబ్బందితో కలిసి విచారణకు వెళ్లిన ఎస్సై రమేష్‌కుమార్‌ను మంకెన శ్రీనును నెట్టి వేసి పారిపోవటంతో ఎస్సై పక్కనే ఉన్న రాళ్లకు ప్పపై పడగా గాయలయ్యాయి. విధులను ఆటంకం కలిగించి, తనను గాయపరిచిన ఘటనలో శ్రీనుపై కూడా కేసు నమోదు చేశామని తెలిపారు.

కాంగ్రెస్ శ్రేణులపై పోలీసుల దౌర్జన్యాలు..

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు దౌర్జ న్యాలకు పాల్పడుతున్నారని.. దీన్ని చూస్తూ ఊరు కోబోమని పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్ర సాద్ హెచ్చరించారు. మండలంలోని ముత్యాలగూ డెంలో పోలీసులు అదుపులోకి తీసుకునే క్రమంలో గాయపడిన మంకెన వాసును టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావుతో కలిసి ఆదివారం ఆయన పరామర్శించి మాట్లాడారు. ఎమ్మెల్యే కాన్వాయ్‌పై రాళ్లదాడి జరిగిందని పోలీసులు కాంగ్రెస్ నాయకు లను ఇబ్బంది పెట్టారని, గొడవతో సంబంధం లేని వాసును ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి అర్ధరాత్రి అరెస్ట్ చేసేందుకు యత్నించారన్నారు. ఈ క్రమంలో ఆయన గాయపడ్డారని తెలిపారు. పండితాపురంలో తమ పార్టీ కార్యకర్తల తలలు పగిలినా పట్టించు కోలేని పోలీసులు ఇక్కడ మాత్రం ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి ప్రోద్బలంతో కాంగ్రెస్ శ్రేణులను వేధిస్తున్నారని ఆరోపించారు. ముత్యాలగూడెం సర్పంచ్ బొల్లికొండ శ్రీనివాస్, నాయకులు ఎడవెల్లి రాంరెడ్డి, హఫీజుద్దీన్, కల్లెం వెంకటరెడ్డి, రమేష్‌రెడ్డి, వీరభద్రం, వెంకన్న, నాగరాజు, రాజశేఖర్ తదితరు లు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి



పనులు పరిశీలిస్తున్న సుడా చైర్మన్

ఖమ్మంమయూరిసెంటర్: రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని, నాణ్యత లోపించకుండా చూడాలని సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ అధికారులకు సూచించారు. నగరంలోని 25, 26 డివిజన్‌లలో సుడా నిధులతో నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయ కులు గోళ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా సభను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రుద్ర ప్రదీప్

ఖమ్మం అర్బన్: ఖమ్మంలో ఈనెల 15న జరగనున్న బహిరంగ సభకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హాజరుకానున్నారని, ఈ సభకు బీజేపీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయా లని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్ కోరారు. ఖమ్మం అర్బన్ అధ్యక్షుడు కుమిలి శ్రీనివాస్ అధ్యక్షతన నాయకుడు మందడపు ప్రభాకర్‌రెడ్డి ఇంట్లో ఆదివారం జరిగిన సమావేశం లో ప్రదీప్ మాట్లాడారు. మహాజన్ సంపర్క్ అభి యాన్‌లో భాగంగా మోదీ తొమ్మిదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని వివరించేలా బహిరంగ సభలో అమిత్‌షా మాట్లాడుతారని తెలిపారు. ఈ సమావే శంలో బీజేపీ ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అం జయ్య, నాయకులు నాగరాజు, జి.సుగుణ, పి.రమే ష్, అచంటి కోటేశ్వరరావు, వి.రమేష్, వీరబాబు, పల్లపు వెంకన్న, శ్రీకృష్ణ, కిరణ్, వీరయ్య, పి.నాగేశ్వ రరావు, రామారావు, విష్ణువర్ధన్‌రెడ్డి, అశోక్, సురేష్, వీరేష్ పాల్గొన్నారు.

కవి కుటుంబానికి సన్మానం



సన్మానిస్తున్న తహసీల్దార్ శైలజ

ఖమ్మంఅర్బన్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఖమ్మంఅర్బన్ తహసీల్దార్ ఆధ్వర్యంలో సమరయోధుడు, ఉర్దూ కవి దివంగత హీరాలాల్ మోరియా కుటుంబాన్ని సన్మానించారు. నగరంలోని గాంధీచౌక్ రైల్వే గేటు సమీపంలో ఉన్న హీరాలాల్ మోరియా ఇంటికి వెళ్లి కుమారుడు ప్రదీప్, భార్య ప్రభావతిలను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.శైలజ, ఆర్.రవి, ఉద్యోగులు, కార్పొరేటర్ పసుమర్తి రాం మోహన్‌రావు, కల హిందూజైన్, కళ సీతల్‌జైన్, కిర ణ్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.

చందాల కేశవదాసుకు నివాళి

కూసుమంచి: తెలంగాణా దశాబ్ది ఉత్సవాల్లో భాగం గా మండలంలోని జక్కేపల్లి గ్రామానికి చెందిన తొలి తెలుగు టాకీ గేయ రచయిత, హరికథా కళాకారుడు చందాల కేశవదాసుకు నివాళులర్పిం చారు. నాయకన్‌గూడెంలోని కేశవదాసు స్థూపం వద్ద తహసీల్దారు మీనన్, సర్పంచ్ కాసాని సైదులు తదితరులు నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ వీరారెడ్డి, జహంగీర్ షరీఫ్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ పల్టీ..



నేలకొండపల్లి: రైతు పొలం దుక్కి దున్ను తుండుగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీకొట్టింది. స్థానికులు వివ రాల మేరకు మండలంలోని సుర్దేపల్లి గ్రామానికి చెందిన పి.పిచ్చయ్య ఆదివారం తన పొలంలో దుక్కి దున్నుతుండగా ట్రాక్టర్ అదుపు తప్పి ఒక్క సారిగా పల్టీకొట్టింది. ఈ ప్రమాదంలో పిచ్చయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అతన్ని ఆస్పత్రికి తరలించారు.

మెట్టెలు, పుస్తెలు వితరణ

రఘునాథపాలెం: మండలంలోని చిమ్మపూడి గ్రామంలో మద్దుల భాస్కర్. నాగమణి దంపతుల కుమార్తె మద్దుల మహేశ్వరి వివాహం సందర్భంగా ఉపసర్పంచ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుత్తా వెం కటేశ్వర్లు ఆదివారం పుస్తెలు, మెట్టెలు అందజే శారు. ఈ కార్యక్రమంలో తోటి కోలాట కళాబంద మహిళలు, యాకుమియా, గాడిచర్ల సత్యనారాయ ణ, సచ్చా వీరబాబు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



ఆహ్వాన పత్రికను అందజేస్తున్న పుల్లమ్మ

నేలకొండపల్లి: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళ వారం నిర్వహించే తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోనాయి గూడెం సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ సూచించారు. మండలంలోని కోనాయిగూడెంలో దశాబ్ది ఉత్స వాల ఆహ్వాన పత్రికలను అంగన్‌వాడీ ఆధ్వర్యంలో ఇంటింటా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అం గన్‌వాడీ టీచర్ వల్లమూడి నాగమణి పాల్గొన్నారు.

‘మన బస్తీ- మన బడి’పై వీడియో చిత్రీకరణ



చిత్రీకరణను పర్యవేక్షిస్తున్న అధికారులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని పాండురంగాపురం పాఠశాలలో తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో భాగం గా ఆదివారం ‘మన బస్తీ- మన బడి’ కార్యక్రమం పై వీడియో చిత్రీకరణ చేపట్టారు. ఎంఈఓ ఎం .శ్రీనివాస్, జిల్లా కో ఆర్డినేటర్ రమణక్రిష్ణల పర్యవే క్షణలో వీడియో చిత్రీకరణ నిర్వహించారు.

ముగిసిన టేబుల్ టెన్నిస్ పోటీలు



విజేతలతో నిర్వాహకులు

ఖమ్మం స్పోర్ట్స్: ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడి యంలో నగరస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచే సిన సమావేశంలో డాక్టర్ అనుమోలు అప్పారావు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. బాలికల సింగిల్స్ వివిధ కేటగిరీల్లో జి.సిరి, పి.వం శీక, యస్మిత, ఎం.ధరణి, చంద్రిక, అక్షిత, శివాని, బాలుర విభాగంలో శ్రేయాన్, బెన్సీ, జి.చారిక్, హితేష్, అక్షిత్, రాధాకృష్ణ, హరి, మోహిత్, జ్వలిత్ విజేతలుగా నిలిచారు. హార్వెస్ట్ స్కూల్ అధినేత పి.రవిమారుత్, దుగ్గినేని చంద్రశేఖర్, దిలీప్‌చౌదరి, స్పర్శ హాస్పిటల్ బాధ్యులు కాకి భాస్కర్, టోర్నీ నిర్వాహకులు ఓలేటి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.